తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
31 మే 2024
సంపుటి : 01
సంచిక : 363
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తెలంగాణ ఆవిర్భావ వేడుకకు

## కెసిఆర్‌కు సిఎం రేవంత్ ఆహ్వానం

హైదరాబాద్, రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆహ్వాన లేఖ రాశారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా లేఖ రాశారు. లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని ప్రభుత్వ సకాహాదారు ప్రోటోకాల్ ఇన్‌చార్జ్, హర్కర వేణుగోపాల్, ప్రోటోకాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు బాధ్యతలు -మిగతా 2 లో



# రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

- రెండు వర్షన్లలో రూపొందించిన కవి అందెశ్రీ
- ఆమోదించిన సిఎం రేవంత్ రెడ్డి
- లోగోపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడి
- జూన్2న ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరణ
- అఖిలపక్షభేటీలో గేయాన్ని ఆలపించిన కీరవాణి బృందం
- గేయం బాగుందని కితాబిచ్చిన నేతలు

తరంగాలు-హైదరాబాద్,

జయ జయహే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ -మిగతా 2 లో



## అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

- యధావిధిగా జవాన్ల నియామకం
- ఒడిషా ప్రచారంలో రాహుల్ వెల్లడి



తరంగాలు-భువనేశ్వర్,

అగ్నివీర్ పథకంతో జవాన్లను మజ్దూర్‌గా ప్రధాని మోదీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. ఈ అగ్నీవీర్ పథకాన్ని రద్దు చేస్తామని, జవాన్లను మళ్లీ సైనికులుగా -మిగతా 2 లో



## ముగిసిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం

- జూన్ 1న తుదిదశ పోలింగ్..అదేరోజు ఎగ్జిట్ పోల్స్
- ప్రధాన ప్రచారాస్త్రంగా రాజ్యాంగం
- కీలకంగా మారిన రిజర్వేషన్ల అంశం

న్యూఢిల్లీ, హోరాహోరీగా సాగిన లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. జూన్ 1న 8 రాష్ట్రాల్లోని 57 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. చివరి దశ ఎన్నికల్లో మొత్తం 904 మంది పోటీ పడుతున్నారు. -మిగతా 2 లో


## జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి

- మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది
- ఓటర్లందరూ పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొనాలి
- విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా
- గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది
- ప్రధాని మోదీ వీడియో సందేశం
- వారణాసి లోక్‌సభ నుంచి ప్రధాని మోదీ పోటీ

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఈ నేపథ్యంలో వారణాసి ఓటర్లకు ప్రధాని -మిగతా 2 లో







## విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

-అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి
-యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా
-అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

2 లో



## రాజముద్రలో చార్మినార్ తొలగింపు

- చార్మినార్ వద్ద బిఆర్‌ఎస్ ఆందోళన
- రేవంత్ సర్కార్ మూర్ఖ నిర్ణయాలని కెటిఆర్ విమర్శ

తరంగాలు-హైదరాబాద్,


తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని -మిగతా 2 లో

## విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం ప్రయోగం

-గతేడాదికన్నా మించి అందుబాటులో విత్తనాలు
-కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
-రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణోత్సవాలు
-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల -మిగతా 2 లో



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper

# రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

(మొదటి తరువాయి)

ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినేట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు.

# జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి

(మొదటి తరువాయి)

మోదీ వీడియో సందేశం పంపారు. 'మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది. జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి. ఓటర్లందరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి పోలింగ్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి. భక్తి, శక్తి, విరక్తికి ప్రతీక కాశీ. వారణాసి ప్రపంచానికి సాంస్కృతిక రాజధాని. సంగీతం, శాస్త్రాలకు కాశీ నిలయం. విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది' అంటూ ఆ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారణాసి లోక్ సభ స్థానం నుంచి ప్రధాని మోదీ పోటీ చేస్తున్నారు. కాగా, లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఆరు దశల్లో పోలింగ్ పూర్తి అయ్యింది. 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఎనిమిది రాష్ట్రాలు, మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో మొత్తం 57 పార్లమెంట్ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ పోలింగ్ లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. హిమాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ నుంచి 13 స్థానాలకు, పశ్చిమబెంగాల్ నుంచి 9 స్థానాలకు, బీహార్ నుంచి 8 స్థానాలకు, ఒడిశా నుంచి 6 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 స్థానాలకు, జార?ండ్ నుంచి 3 స్థానాలకు, చండీగఢ్ నుంచి ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనున్నది. ఇప్పటివరకు మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశలో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదైంది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక ఆరో దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదైంది. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. కాగా.. పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో లోక్‌సభ ఎన్నికలు-2024 కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని నిర్వహించారు. సిక్కులపై కీలక ప్రకటన చేసిన మోదీ, అయోధ్యలో రామ జన్మస్థలం కోసం సిక్కులు మొదటి యుద్ధం చేశారన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలు-2024కి సంబంధించి ఏడోవ, చివరి దశ ఓటింగ్ జూన్ 1న జరుగుతుంది. ఈరోజుతో అంటే గురువారం ఎన్నికల ప్రచారం నిలిచిపోనుంది. పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో చివరి దశలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని ఇక్కడే నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంజాబ్ మన భారతదేశానికి గుర్తింపు అని, ఇది మన గురువుల పుణ్యభూమి అని అన్నారు. అంతేకాదు అయోధ్యలో రామ జన్మభూమి కోసం తొలి యుద్ధం చేసింది సిక్కులే అని అన్నారు. నేడు దేశంలో ఆకాంక్షలు కొత్తవి, అంచనాలు కొత్తవి, విశ్వాసం కొత్తవి అని ప్రధాని అన్నారు. దశాబ్దాల తరవాత అలాంటి సమయం రాగానే సంపూర్ణ మెజారిటీతో కేంద్ర ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందన్నారు. ప్రతి భారతీయుడి 'అభివృద్ధి చెందిన భారతదేశం' అనే కల త్వరలోనే నేరబోతుందన్నారు అందుకే ప్రతి దేశస్థుడు మనల్ని ఆశీర్వదిస్తున్నారన్నారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేయాలని దేశప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోంది.

# విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

**-అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి**
**-యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా**
**-అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర**

హైదరాబాద
విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రత్తి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాలను పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుంచి కొనాలని సూచించారు. రైతులు విత్తనాలకు సంబంధించి ప్రతి కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పత్తి, పచ్చిరొట్ట లభ్యత, విత్తనాల పంపిణీపై రాష్ట్రస్థాయి అధికారులతో వ్యవసాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష నిర్వహించారు. నకిలీవిత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలకు వచ్చిన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశించారు. సీడ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... జిల్లాల వారిగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా ప్యాకెట్లు కూడా జూన్ 5వ తేదీలోగా జిల్లాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో రైతుల అవసరం మేరకు ప్రత్తి, జిలుగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వివరించారు. విత్తనాలను జిల్లా కలెక్టర్లు రైతులకు సక్రమంగా చేరేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి భారీ సంఖ్యలో వస్తే కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకనుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రతినిత్యం పర్యటిస్తూ విత్తనాల విక్రయ కేంద్రాలు, జిలుగ, జనుము సరఫరా చేసే కేంద్రాల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం ప్రయోగం

(మొదటి తరువాయి)

పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకకు కెసిఆర్‌కు సిఎం రేవంత్ ఆహ్వానం

(మొదటి తరువాయి)

అప్పగించారు. కేసీఆర్‌ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో అధికారులు చర్చలు జరిపారు. కేసీఆర్ గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఆయన సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు. అప్పగించారు. కేసీఆర్‌ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో అధికారులు చర్చలు జరిపారు. కేసీఆర్ గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఆయన సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

# ముగిసిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం

(మొదటి తరువాయి)

గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల అంకంలో ప్రచార పర్వానికి తెరపడినట్లయింది. ఈసారి ఎన్నికల్లో రాజ్యంగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల రద్దు అంశం కీలకంగా మారింది. రామమందిరం నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ చివరకు రిజర్వేషన్లు రద్దు చేయం.. రాజ్యాంగాన్ని కాపాడుతామని వివరణ ఇచ్చుకునే దిశగా టర్న్ అయ్యింది. రిజర్వేషన్ల రద్దు అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదట బయటపెట్టారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదం వెనుక ఉన్న మతలబును, ఆర్ఎస్ఎస్ విధానాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా అంతా రిజర్వేషన్ల అంశమే కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకాన్ని వెంట పెట్టుకొని ప్రచారానికి వెళ్లారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా, సర్వే సంస్థలు ఎన్నికల వేళ నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈసీ ఆంక్షల కారణంగా వాటిని ప్రసారం చేయలేదు. బయట పెట్టలేదు. జూన్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తుది విడుత పోలింగ్ కొనసాగనుంది.సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్స్ కు ఈసీ అనుమతిం చింది. ఆ రోజు మీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించనున్నాయి.

# అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

(మొదటి తరువాయి)

మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. దాంతో పాటు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. పూరీ జగన్నాథుడు మోదీకి భక్తుడని.. ఇటీవల ఓ బీజేపీ నేత ప్రకటించడం రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒడిశా ప్రజలను అవమానించారని మండిపడ్డారు. ఒడిశాలోని భద్రక్ లోక్‌సభ పరిధిలోని సిములియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఇవాళ రాహుల్ పాల్గొని.. మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఆయన మాటిచ్చారు. ఆహారధాన్యాలపై ఇండియా కూటమి ఎమ్మెస్పీని చట్టబద్ధం చేస్తుందని చెప్పారు. ఒడిశాలో బీజెడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయన్న రాహుల్.. కేంద్రం ప్రభుత్వం తనపై 24 పరువు నష్టం, క్రిమినల్ కేసులు పెట్టిందని మండిపడ్డారు. అయినా కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. ఈ రెండు పార్టీలు పేద ప్రజల కోసం పనిచేయట్లేదని.. కేవలం ధనవంతుల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత.. రైతులు, నిరుద్యోగులు, యువకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడతామని రాహుల్ చెప్పారు. ఉపాధి కూలీల రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతామని తెలిపారు.

# రాజముద్రలో చార్మినార్ తొలగింపు

(మొదటి తరువాయి)

విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు.హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు.

# పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయా**



**తరంగాలు -మహబూబాబాద్ :**
పొగాకు పరిశ్రమ జ్యోక్యం నుండి పిల్లలను రక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి బాయి అన్నారు. ట ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సన్నీ ప్రతి సంవత్సరం మే 31న జరుపుకుంటామని , ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేయాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయని పేర్కొన్నారు.ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది. - ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది అని దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది అని తెలిపారు.పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని మరియు దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం మరియు ఇతరములు 30 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14శాతం పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం". అని తెలిపారు.పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80శాతం పొగాకు వినియోగదారులు తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం మరియు మరణాల భారం ఎక్కువగా ఉంటుంది.అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం మరియు సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు మరియు పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది.జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. పోలీసు శాఖతో సమన్వయంతో సి ఓ టి పి ఎ, (సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రొడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది అయితే వాటి అమలు ప్రపంచవ్యాప్తంగా మారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు మరియు కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది.పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు మరియు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలి. అవగాహన పెంచడానికి మరియు పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు మరియు కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలి. పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలి అన్నారు.

# మిర్యాలగూడ లో దారుణం రైలు కింద పడి ఇద్దరు బలవన్మరణం

**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
నల్లగొండ జిల్లా. మిర్యాలగూడ లో దారుణం చోటు చేసుకుంది మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలోని మిర్యాలగూడ కుక్కడం మధ్యలో ఉన్న ఐలాపురం రైల్వే ట్రాక్ పై వివాహిత యవకుడు కలిసి గూడ్స్ రైలు కింద పడి అత్మహత్య చేసుకున్నారు. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం పరిధిలో దుర్గానగర్ కు చెందిన ఆర్. ధనలక్ష్మి (22), జి.దుర్గప్రసాద్ (19) లు గురువారం గుడ్స్ రైలు కు ఎదురుగా వెళ్ళి అత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో ఇరు కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. అయితే ధనలక్ష్మి, దుర్గప్రసాద్ లు గత కొన్ని రోజుల నుంచి వివాహయేతర సంబంధం కొనసాగిస్తున్నారు.





సంబంధం వలన భార్య భర్త ల మధ తరచూ గోడవలు జరుగుతున్నాయి. దీంతో గత మూడు రోజుల క్రితం భర్త ను వదిలి తన పుట్టినిల్లు వెంకటాద్రిపాలెం కు వెళ్ళింది. బుధవారం ఇద్దరు కలిసి ఊరి నుంచి వెళ్లిపోయి గురువారం ఇద్దరు అత్మహత్య చేసుకున్నారు.వివాహిత మహిళ ధనలక్ష్మి కనబడటం లేదని భర్త రవికాంత్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాధు చేశాడు. ఫిర్యాదు చేసిన మరుసటి రోజే భార్య అత్మహత్య చేసుకొవడంతో బంధువులు కన్నీటి పర్యాంతమైయ్యారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు మృతిచెందడంతో ఆయా కుటుంబ సభ్యులతో హస్పటల్ లో రోదనలు మిన్నంటాయి. మృతురాలికి భార్గవ్(4), భవాని(3) పిల్ల లు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం మిర్యాలగూడ ఏరియా ఆస్పుత్రికి తరలించినట్లు రైల్వే ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు

# విత్తన పరీక్షలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**


**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
విత్తన పరీక్షల్లో వేగం పెంచి, విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం లోని భూసార పరీక్షా కేంద్రం సందర్శించి, విత్తన తనిఖీల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు జిల్లాకు చేరగానే, సంబంధిత పరీక్షలు చేపట్టి, శాంపిల్ ఇచ్చిన 4 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పరీక్షల్లో జాప్యం జరిగితే, విత్తనాలు రైతులకు అందడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు.అనంతరం కలెక్టర్, రఘునాథపాలెం పీఏసిఎస్ సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో సంభాషించారు. ఏ పంట సాగు, విత్తనాల సబ్సిడీ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిర్చి, పత్తి, వరి సాగుచేస్తున్నట్లు, సమస్యలు లేవని రైతులు కలెక్టర్ తో అన్నారు. కలెక్టర్, రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ చేశారు.అనంతరం రఘునాథపాలెం లోని జై కిసాన్ విత్తన షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల గ్రోత్ టెస్ట్, ఇన్వాయిస్, షాపు



లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, రైతుల రిజిస్టర్, స్టాక్ బోర్డ్ లను తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, రైతులకు విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఒకే రకమైన విత్తనాలు కొనకుండా, అన్ని రకాల విత్తనాలు ఒకే దిగుబడి ఇస్తాయని రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. అధికారులు విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విత్తన రాయితీలపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గా బొడిగె ఆనంద్ గౌడ్ నియామకం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బొడిగె ఆనంద్ గౌడ్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈసందర్భంగా బొడిగె ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ నన్ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని,తెలియజేస్తున్నాను,నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ కి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డికి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాచకొండ కృష్ణకి,దంతూరి సత్తయ్య,మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కి తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మార్కండేయ గుడి నుంచివలిగొండ ఎక్స్ రోడ్ వరకు నిర్మిస్తున్నటువంటి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి పైపు లైన్లను సరి చేసి ప్రజలకు అనుగుణంగా రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బొడిగె బాలక్రిష్ణ,ముత్యాల భూపాల్ రెడ్డి,సాక్షి విలేకరి,హనుమంత్,దేప రాజు,వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు లవాడ్యా రాము నాయక్ ను పరామర్శించిన

**- డా"తెజావత్ బెల్లయ్య నాయక్**



**మహబూబాబాద్- తరంగాలు న్యూస్**
ప్రముఖ జర్నలిస్ట్ లావాడ్యా రాము నాయక్ గారి తండ్రి గారైన లావాడ్యి వాగ్యా నాయక్ మరణించిగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా గట్టు సుధాకర్ నియామకం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకాల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా గట్టు సుధాకర్ ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా తనను నియమించినందుకు ఉమ్మడి జిల్లా అధ్యక్షునీకి కృతజ్ఞతలు తెలియజేశారు.తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మండల అధ్యక్షునిగా ఎన్నికైన గట్టు సుధాకర్ అన్నారు.ఈ సమావేశంలో బాబు లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

-దొరల పార్టీలో చేరి దళిత ప్రజా ప్రతినిధులను అవమానించడం సబబు కాదు..
-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు..
-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గొద్దు
-మారేపల్లి మనోజ్ కుమార్ తస్మాత్ జాగ్రత్త..
-14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్



**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, స్వేరోస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సూచించారు .గురువారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ బహుజన నినాదంతో సబ్బండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ల దగ్గర భాంచన్ గిరి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనులను మోసం చేశారని ఆరోపించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయనే భయంతో ముందస్తుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు.తన రాజకీయ స్వార్థం కోసం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు. ఖబడ్దార్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల మీద పార్టీ అగ్రనాయకత్వం మీద కానీ పార్టీ మీద గాని ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన అసలు ఊరుకోబమని తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పినా కూడా సిగ్గు రావటం లేదన్నార. బహుజన వాదిని అని చెప్పి దొర గడీలో బందీ అయిన నువ్వు ఇంకా మాట్లాడడం చాలా సిగ్గుచేటు తస్మాత్ జాగ్రత్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సభాముఖంగా హెచ్చరిస్తున్నానన్నారు ...

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు.



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈ తాప రాములు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మరియు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిలు భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యాయని రాబోయే రోజుల్లో సరికొత్త పథకాల ప్రవేశపెట్టబోతుందని, కాంగ్రెస్ పార్టీ అంటే ఒక నమ్మకం అని 6 గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంజరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రం ఎంతో అభివృద్ధిసాధిస్తుందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని వారు అన్నారు.

## కామ్రేడ్ చుక్క ముత్తయ్యకు ఘన నివాళులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో సిపిఐ టౌన్ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య పార్థీవ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క ముత్తయ్య సిపిఐ పార్టీలో ప్రజానాట్యమండలి కళాజాతలో చేసిన సేవలు గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,టౌన్ కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎఐవైఎఫ్ మోత్కూర్ మండలకార్యదర్శి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేయు బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా ఇప్పలపల్లి నరేందర్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ బొమ్మలరామారం మండల అధ్యక్షులుగా ఇప్పలపల్లి నరేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రోజున జరిగిన మండల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా పాల్గొని వారికి నియామక పత్రాన్ని అందజెశారు. అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వారిలో ఉపాధ్యక్షులుగా జెమ్మిగారి విజయరాజ్ , ప్రధాన కార్యదర్శిగా గూదె బాలరాజు, సహాయ కార్యదర్శిగా గడ్డం హరీష్, కోశాధికారిగా బేతల లక్ష్మణ్ , కార్య వర్గ సభ్యులుగా ఎల్లబోయిన విశ్వనాథం తదితరులు ఎన్నుకున్నారు.

## జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట: డిఈఓ గోవిందరాజు



**తరంగాలు-నాగర్ కర్నూల్** జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో మూడు నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలని ఘనంగా నిర్వహించానున్నట్లు నాగర్ కర్నూల్ డి ఈ ఓ గోవిందరాజులు బుధవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడం విద్యార్థుల సమేద్దును పెంచడం కోసం రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు


## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం


-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గొద్దు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,స్వేరోస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ సూచించారు.గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన నినాదంతో సబ్బండ వర్గాలను మోసం చేసి దొర కాళ్ల దగ్గర భాంచన్ గిరి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పేరుతో బహుజనులను మోసం చేశారని ఆరోపించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవిలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయనే భయంతో ముందస్తుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు.తన రాజకీయ స్వార్థం కోసం బహుజన సమాజాన్ని వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాయలో బహుజన సమాజం మగ్గవద్దని సూచించారు.

# కనుల పండుగ గా సామూహిక వివాహాలు







-165 జంటలకు సామూహిక వివాహాలు
- హాజరైన త్రిదండి చిన్న జీయర్ స్వామి

**పినపాక /తరంగాలు** ఆదర్శ మూర్తులైన శ్రీ సీతారాముల కళ్యాణం కనులారా చూస్తున్నాయా అనుకుంటూ జనం పులకరించిపోయారు. అలవైకుంఠం ఇలకు దిగివచిందన్నట్లుగా కళ్యాణాలు కమనీయంగా జరిగాయి. అందంగా అలంకరించబడ్డ కళ్యాణ వేదికలో వేద పండితుల మంత్రోత్చరణాలు, మంగళవాయిద్యాలు, సామూహిక కల్యాణాలు వైభవంగా నిర్వహించారు అది ఎక్కడో తెలుసా...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో 165 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించగా,ఈ సామూహిక వివాహాలకు త్రిదండి చిన్నజీయర్ స్వామి హాజరయ్యారు. గురువారం మణుగూరు మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన 165 సామూహిక వివాహలు సామాజిక సేవ నాయకురాలు, ట్రస్ట్ సభ్యురాలు గంట రాధ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి పాల్గొని వివాహాలు జరిపించారు. ముందుగా 165 మంది జంటలకు విశేష పూజలు పూజలు నిర్వహించి వివాహ నియమాలను, హిందుత్వంలో వివాహం యొక్క గొప్పదనం వివరించారు. భార్య, భర్తల దాంపత్యం గురించి దంపతులకు వివరించారు. అనంతరం జంటలకు మంగళ సూత్రాలు, మెట్టలు పంపిణి చేశారు. తదనంతరం వేద మంత్రాలు, వాయిద్యాలతో జంటలకు కళ్యాణ మహోత్సవం జరిపించారు. ప్రతి జంటను అక్షింతలతో ఆశీర్వదించి తలంబ్రాలు చల్లారు. త్రిదండి చిన్నజీయర్ స్వామితో పాటు ముగ్గురు జీయర్లు దంపతులను ఆశీర్వదించారు. 165 మండపాలలో 30 మంది పరివార్లు, వేద పండితులు వివాహ కార్యక్రమ తంతు నిర్వహించారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి వస్తున్నారని తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. చిన్న జీయర్ స్వామి ప్రవచనాలను విన్నారు. కళ్యాణ అనంతరం సుమారు 20వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, చిన్న జీయర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ కలసి కారిమ్మికుల సమస్య లును వివరించిన సంఘ నాయకులు.

-రామన్నపేట లేబర్ ఆఫీస్ పనితీరు పై చర్యలు తీసుకోవాలి
-బి జె పి, టీ ఎస్ ఎస్ ఏ. ల డిమాండ్.



**తరంగాలు /చౌటుప్పల్ /** తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫ్ సీఈవో డాక్టర్ ఈ గంగాధర్ తో కార్మికుల సమస్యల గురించి చర్చించి వారి సమస్యల పరిష్కారం కొరకై కృషి చేయాలని రామన్నపేట మండలం లేబర్ ఆఫీస్ సిబ్బంది నిర్లక్ష్యంపై కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించి పరిష్కారం దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో పూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోలి నరసింహ గారు తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య పాల్గొన్నారు

## పల్లె సమగ్ర సేవ కేంద్రం(మీసేవ)మహిళ వి ఎల్ ఇ లతో అవగాహన సమావేశం.



**తరంగాలు -మహబూబాబాద్**

గురువారం మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో పల్లె సమగ్ర సేవ కేంద్రం వి ఎల్ ఇ లకు మీ సేవ అప్లికేషన్ లు చేసేటప్పుడు ఎదురయ్యే సాంకేతిక సమస్యలు మరియు ఇతర సర్వీసుల పైన అవగాహన కల్పించటం జరిగింది. మహబూబాబాద్ జిల్లాలో ముప్పై ఏడు గ్రామాలకు చెందిన మహిళా వి ఎల్ ఇ లు మీటింగ్ లో పాల్గొన్నారు. మీటింగ్ లో తమ సమస్యలను అధికారులకు వివరించటం జరిగింది.వారి సలహాలను, సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్(మీసేవా) ప్రశాంత్ మరియు శ్రీనిధి రిజినల్ మేనేజర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# పగిడిపల్లి కారుణ్య మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి..

**-"దళిత, ఆదివాసి సంఘాల డిమాండ్"**

**పినపాక /తరంగాలు**

ఒకే అనుమతితో మారుతి కళాశాలు మూడు కాలేజీలు మరియు హాస్పటల్లో ఏ రకంగా ఏజెన్సీ ప్రాంతంలో 1 /70 చట్టానికి విరుద్ధంగా బిల్డింగులు బహుళ అంతస్తులతో నిర్మించుకొని ఐదవ షెడ్యూల్డ్ చట్టాలని తుంగలో తొక్కి, ఆదివాసులు త్యాగలతో కూడుకున్న హక్కులను, చట్టాలను, చుట్టాలుగా మార్చుకున్న మారుతి కళాశాల యజమాన్యం పై చట్ట ప్రకారంగా తీవ్రమైన కేసు నమోదు చేయాలి. డాక్టర్"కాంతారావు కుమారుడి అరాచకాలు బయటికి తీసి అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు మరియు పోస్కో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వారు నిర్మించుకున్న అక్రమ బిల్డింగులు భద్రాచలంలో ఎన్నో తెలిస్తే ప్రజలే ఆశ్చర్యపోతారు. మారుతి కళాశాల అనుమతులు ఏ రకంగా ఏజెన్సీ



ప్రాంతంలో మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతూ బ్యాక్వర్డ్ పీపుల్స్ ని చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది వెళుతున్నారు. ఏజెన్సీ చట్టాలను గౌరవించి అనుసరించి ఎంతమందిని పేద విద్యార్థులను చదివించినారు అని యజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నాం..? విద్యార్థి పగిడిపల్లి కారుణ్య మృతి చాలా బాధాకరం ఎలక్షన్ కోడ్ అయిపోయిన వెంటనే వెయ్యి మంది మహిళలతో ఆందోళనకు పిలిపినిస్తున్నం. అక్రమంగా కొనసాగుతున్న మారుతి కళాశాల ముందు ఆందోళన చేస్తాం,ప్రభుత్వం చేత మూతపడే దాకా మా పోరాటం ఆగదు బావా సారూప్యం ఉన్న సంఘాలను,పార్టీలను కలుపుకొని పోరాడుతామని తెలుపుతున్నాం.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ -తరంగాలు న్యూస్**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో గురువారం రోజున బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం లో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు రానున్న విద్యా సంవత్సరం లో ఉన్న డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాల లో బడి ఇడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బడి బాట నిర్దేశించిన ప్రతిపాదనల ననుసరించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు దిశా



నిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసేలా బడి బాట కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు జిల్లాను విద్యలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాట కార్యక్రమం లో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యే లా అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.డబ్ల్యు.ఓ వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య ,డీఈఓ రామారావు, ఈ.డి.ఎస్.సి కార్పొరేషన్ బాలరాజు, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్,కార్మిక శాఖ అధికారి రమేష్, కె.జి.బి.వి అధికారి విజయకుమారి,మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డి ఆర్ డి ఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ.ఉపేందర్ పాల్గొన్నారు.

## లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులకు

**-రివార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**


ఇటీవల జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయిన ఏటూర్ నాగారం-మహాదేవపూర్ ఏరియా కమిటీ సభ్యుడైన కోవాసి గంగాఏమహేష్ఏజనార్దన్ మరియు అతడి భార్య సోడి ఉంగిఏర్మూన్నీ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంజూరైన రివార్డులను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ చేతుల మీదుగా అందజేశారు.వీరిద్దరూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో ఏరియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రూపాయల రివార్డును ప్రకటించడం జరిగింది.ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వీరిద్దరికీ ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అందజేశారు. జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలియజేసారు.లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేసే చాలా మంది సభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి లో 76 అడుగుల మేరీ మాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బిషప్‌లు

**-హాజరైన ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్, పలు జిల్లాల బిషప్ లు, మత గురువులు.**
**-నేత్రపర్వంగా కళారూపాలతో శోభాయాత్ర.**

**తరంగాలు /కూసుమంచి/**

పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల అద్భుతాల దేవ మాత మేరీ మాత స్వరూపం ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోని మత గురువుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవం వేడుకగా నిర్వహించారు. తొలుత పాలేరు చెక్పోస్ట్ నుంచి మేరీ మాత పుణ్యక్షేత్రం వరకు కళారూపాలతో శోభాయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డప్పు, కోలాటం, కొమ్ము నృత్యాల కళాబృందాలు పలు వాయిద్య పరికరాలతో ప్రత్యేక వేషధారణలో నిర్వహించిన ఈ శోభాయాత్ర అందరిని ఆకట్టుకుంది. ఈ శోభాయాత్ర లో పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము అంటోనీ,ఖమ్మం పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసప్ లను అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పుణ్యక్షేత్రం ప్రత్యేక ముఖద్వారాన్ని , ఏసుప్రభు విగ్రహాలను అతిధులు ఆవిష్కరించి ఆ తర్వాత గుహాలయం లో ఉన్న చిన్న మరియమాత విగ్రహాన్ని సెయింట్ ఆంథోనీ విగ్రహాన్ని బిషప్ లు ఆవిష్కరించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపాన్ని ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్



నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్ వరంగల్ ప్రవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసెఫ్ , ఫాదర్ కొమ్ము అంథోని భక్తుల కరతాల ధ్వనులతో జయహెూ మేరీ మాత, జయహెూ మెస్సయ్య నినాదాలు మధ్య కన్నుల పండువగా ఆవిష్కరణ వేడుక నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వేదికపై పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంథోని 25 వసంతాల గురుత్వా సిల్వర్ జూబ్లీ ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. విద్యార్థుల స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, వరంగల్ ప్రొవైన్షియల్ సుపీరియల్ సిస్టర్ బిజీ జోసెఫ్, ఫాదర్ కొమ్ము అంటోనీ లు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ఏసుప్రభు మార్గం సకల జనులకూ మార్గదర్శకం అన్నారు. శాంతి, సమాధానం , ప్రేమ ,దయ, కరుణ లను అందరికీ పంచి విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని క్రీస్తు ప్రభువు అనుసరించారని తెలియజేశారు. ఏసుప్రభుకు జన్మనిచ్చిన మరియమాత దేవ మాతగా అందరికీ కరుణాకటాక్షాలను అందిస్తున్నారన్నారు. పాలేరు పుణ్యక్షేత్రంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76 అడుగుల మేరీమాత స్వరూపం నిర్మించడం వలన ఈ పుణ్యక్షేత్రం దేశ ,విదేశాలలో ప్రసిద్ధి పొందుతుందని వివరించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా మత గురువుగా వివిధ ప్రాంతాలలో పనిచేసిన భాగ్యం లభించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రజల కష్ట సుఖాలలో భాగస్వామ్యం అయి ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో పాల్గొనే గౌరవం దక్కిందన్నారు. మరియమాత తనకు అందించిన వాక్కు ప్రకారం పాలేరు పుణ్యక్షేత్రంలో 76 అడుగుల అద్భుతాల మేరీ మాత స్వరూపం నిర్మించే అరుదైన అదృష్టం తనకు లభించిందని పేర్కొన్నారు. మేరీ మాత స్వరూపం నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు భక్తులకు ఏడు అద్భుతాలు జరగడం పాలేరు పుణ్యక్షేత్రం మహిమను తెలియజేస్తుందన్నారు. పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రఖ్యాతి పొందుతుందని ఫాదర్ కొమ్ము ఆంటోనీ వివరించారు. అనంతరం ఫాదర్ కొమ్ము అంథోని ని బిషప్ లు, మత గురువులు గజమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఫాదర్ డానియల్, కొమ్ము ప్రసాద్ అందించిన ఆధ్యాత్మిక సంగీత విభావరి అందరినీ ఉర్రూతలూగించింది. ఈ వేడుకల్లో ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొమ్ము ప్రసాద్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వందమంది మత గురువులు, మతకన్యలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## హద్దులు దాటి తవ్వకాలు చోద్యం చేస్తున్న సంబంధిత అధికారులు

**తరంగాలు/కన్నాయిగూడెం**



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని ఏటూరు క్వారీ లో 130 లారీలు వస్తున్నట్లు స మాచారం ఒక్కో లారీ దగ్గర 3500 రూపాయలు లోడింగ్ ఛార్జ్ కింద వసూలు చేస్తున్నారని కొందరు లారీ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇసుక తవ్వాకాలకు హద్దులు లేవు ఏటూరు ఇసుక క్వారీ మాపియాకు రాజ్యం కాంట్రాక్టరుల దోపిడీ ఇష్టం

**హద్దులు దాటి తవ్వకాలు చోద్యం చేస్తున్న సంబంధిత అధికారులు**

**తరంగాలు/కన్నాయిగూడెం**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని ఏటూరు క్వారీ లో 130 లారీలు వస్తున్నట్లు స మాచారం ఒక్కో లారీ దగ్గర 3500 రూపాయలు లోడింగ్ ఛార్జ్ కింద వసూలు చేస్తున్నారని కొందరు లారీ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇసుక తవ్వాకలకు హద్దులు లేవు ఎవరైనా అడుగుతే చంపేస్తామని కాంట్రాక్టర్లు బెదిరింపులు అంతే కాదు ప్రధాన రహదారి లారీలు ఆగడం వలన ప్రధాన రహదారి పై ప్రాణ ప్రయాణంతో ప్రయాణ చేస్తున్నారని ప్రజలు అంటున్నారు

# విద్యార్థిని విద్యార్థులకు పండ్లు గుడ్లు బిస్కెట్ ప్యాకెట్లు అందజేత



వలిగొండ తరంగాలు

శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ వలిగొండ హై స్కూల్ క్రీడా మైదానంలో ప్రభుత్వం చేపట్టిన వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు లాగే ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం దాత దంతూరి వెంకటేశం గౌడ్ ఫోటో వీడియో గ్రాఫర్ గుడ్లు బిస్కెట్లు అరటి పండ్ల విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ వేసవి కాల శిక్షణ తరగతులకు వస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటి వద్ద సెల్ఫోన్లకు టీవీలకు ఎక్కువ టైం కేటాయించవద్దు ఇంటి వద్ద తల్లిదండ్రులు చెప్పిన విధంగా ఉండగలరు ఈ కార్యక్రమంలో హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ పోలేపాక బిక్షపతి మైసొల్ల శ్రీకాంత్ వంగరి రమేష్ డిఎన్ఆర్ సెల్ పాయింట్ ఎడవెల్లి అనిల్ కుమార్ తవుటం రమేష్ వేసవి కాల శిక్షణ తరగతులకు ఇన్చార్జులు స్వామి రాజ్ ఎక్కలదేవి మల్లేశ్ పోలెపాక సాయి కుమార్ మచ్చ గిరి వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న డీసీఎం వ్యాన్ పల్టీ

- సంఘటన స్థలానికి చేరుకున్న బోనకల్ తాసిల్దార్,పోలీస్ సిబ్బంది.
-రీసైక్లింగ్ చేసి కొత్త బ్యాగులు నింపినట్లు అనుమానం వ్యక్తం చేసిన అధికారులు
-పట్టుబడ్డ బియ్యాన్ని అధికారుల పరిశీలన నిమిత్తం గోడౌన్ కి తరలింపు.



తరంగాలు /బోనకల్ /

బియ్యం అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది,ప్రభుత్వం పేదలకు అందిస్తున్న బియ్యాన్ని కొంతమంది దళారులు కేజీ 8 రూపాయల వద్ద నుంచి అతి తక్కువ ధరకు తీసుకొని కేజీ 15 నుంచి 25 రూపాయల వరకు వేరే వ్యక్తులకు అమ్ముతుంటారు.వారు తిరిగి అదే బియ్యాన్ని మిల్లులలో రీసైక్లింగ్ చేసి అనుమానం రాకుండా కొత్త సంచులలో నింపి దూర ప్రాంతాలకు తరలిస్తూ అధిక ధరలకు అమ్మి లక్షల్లో సంపాదన గడిస్తున్నారు.ఈ మాఫియా ముఠాను జిల్లా స్థాయి అధికారులు సైతం అడ్డు అదుపు చేయలేకుండా పోతుండడం,పీడీఎస్ బియ్యం యదేచ్ఛగా అక్రమార్కులు రవాణా చేస్తున్న ఎక్కడ కనీసం అధికారులూ దాడులు చేసిన దాఖలాలు లేవు.తాజాగా గురువారం సూర్యపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లా లోని మధిర పట్టణంలోని ప్రముఖ షాపులకు,హోటల్స్,రెస్టారెంట్లకు వీడియోస్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి సుమారు 200 కింటాలు లోడ్తో వెళు_న్న డీసీఎం వ్యాన్ డ్రైవర్ అతివేగం కారణంతో మధిర క్రాస్ రోడ్ వద్ద భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో అదుపుతప్పి పల్టీ కొట్టడం జరిగింది.డీసీఎంలో రీసైక్లింగ్ చేసి కొత్త 25కేజీల సంచులు నింపిన బియ్యపు సంచులు చల్లాచెదురుగా రోడ్డుపై పడడంతో స్థానికులు,అటుగా వాహనదారులు గుంపులు గుంపులుగా చేరి బియ్యాన్ని పరిశీలించి అవి రీసైక్లింగ్ చేసి షాపుల్లో అమ్మేందుకు వెళుతున్నట్లు గుర్తించడం జరిగింది.వెంటనే స్థానికులు తాసిల్దార్,పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు.డీసీఎంలో వస్తున్న ఇద్దరు వ్యక్తులు డ్రైవర్,హెల్పర్ ని తాసిల్దార్ వాహనానినీ,బియ్యానికి సంబంధించిన పత్రాలను అడగగా అవేవీ తమ దగ్గర లేవంటూ,డ్రైవర్ లేదు అంటూ పరారీలో ఉన్నాడనీ పొంతన లేని సమాధానాలతో దాటవేశారు.బియ్యాన్ని పరిశీలించిన తహశీల్దార్ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ,పరిశీలన నిమిత్తం బియ్యాన్ని మధిర సివిల్ సప్లై గౌడన్ కు తరలించాలని ఆదేశించారు.అప్పటికే మరో రెండు వాహనాల్లో బియ్యాన్ని ఎక్కించిన టాటా ఏసీలు పరారి అయ్యేందుకు ప్రయత్నించగా తహశీల్దార్ వారిని ఆపి పోలీస్ సిబ్బందితో వాటిని గోడౌన్ కి తరలించడం జరిగింది.ఇంత వరకు బాగానే ఉన్నా గోడౌన్ పంపించిన వందల క్వింటాళ్ల బియ్యం సివిల్ సప్లై అధికారులు పరిశీలించి అక్రమార్కుల పై చర్యలు తీసుకోని వారి ఆట కట్టిస్తారో,లేదా నామా మంత్రంగా చూసి వారి పై కఠిన చర్యలు తీసుకుంటారా.

# నేటితో ముగియనున్న స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్



- 33 జిల్లాల్లో ముమ్మురంగా క్రీడా శిబిరాలు
-ఈరోజు ముగింపు ఉత్సవాలు

హైదరాబాద్ తరంగాలు

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గత 45 రోజుల నుండి నగరంలోని వివిధ స్టేడియాల్లో మరియు జిల్లా కేంద్రాల క్రీడా ప్రాంగణాల్లో సందడి చేసిన వేసవిక్రీడా శిక్షణ శిబిరాలు నేటితో ముగియనున్నాయి. ఇందుకోసం ఈరోజు మేము 31 నాడు వివిధ స్టేడియాల్లో ముగింపు ఉత్సవాలను స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆనందం, ఆహ్లాదం తో శిక్షణ శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో అధికారులను ముందుగాను సమయాత్త పరిచి నిరంతరం సమన్వయం చేస్తూ, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారులు కోచులతో సమావేశంలో నిర్వహించి వేసవి శిక్షణ శిబిరాల విజయవంతంగా ముగిస్తున్నాయని క్రీడా శాఖ అధికారులు తెలిపారు. రేపు ఎల్బీ స్టేడియంలో ఉదయం 8 గంటలకు జరగనున్న ముగింపు వేడుకలకు స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మి ( ఐఏఎస్)ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## మంచి స్పందన

జంట నగరాల్లో ఏప్రిల్ 15న జిల్లా కేంద్రాల్లో మే 1న ప్రారంభమైన ఈ వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థిని విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందని, ఈ శిబిరాల నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అన్ని చర్యలు తీసుకుందని 33 జిల్లాలో ముమ్మరంగా శిక్షణ నిర్వహించి ప్రత్యేక శ్రద్ధతో కోచులను సమన్వయం చేయడంతో మంచి స్పందన లభించి అన్ని స్టేడియాలు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులతో సమ్మర్ క్యాంపులో విజయవంతం అయ్యాయని అధికారులు వివరించారు. వేసవి శిక్షణ శిబిరాల విజయవంతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక క్రీడల సంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్య గారి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ క్లారిటీ బిసి అండ్ ఎండి డాక్టర్ కే లక్ష్మీ మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ప్రణాళిక బద్ధంగా సమీక్షలు నిర్వహించి సమన్వయంతో వ్యవహరించడంతో జంట నగరాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో ఈ శిబిరాలు విజయవంతమయ్యాయని వారు తెలిపారు.

## ఈసారి ప్రత్యేకత మోటివేషన్ క్లాసెస్

దాదాపు 3 దశాబ్దాలకు పైగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అత్తారింటికి ఈసారి వేసిన వేసవి శిక్షణ శిబిరాల్లో ప్రతి క్రీడకు సంబంధించి క్రీడారంగా నిష్ణాతులచే ఆయా క్రీడలకు ఉన్న ప్రాధాన్యతతో పాటు క్రీడలద్వారా విద్యార్థులకు ఉండే అవకాశాల్ని వివరిస్తూ స్పోర్ట్స్ మెడిసిన్ స్పోర్ట్స్ సైకాలజీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ తదితర అంశాల్లో విద్యార్థుల కే కాకుండా వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మోటివేషన్ క్లాసెస్ కు అమర్ కోచింగ్ లో పాల్గొన్న ప్లేయర్లతో పాటు వారి కళ్ళు తండ్రుల నుంచి కూడా మంచి స్పందన లభించింది.

## అంతర్గత పోటీలు

సమ్మర్ క్యాంపు నిర్వహించిన ప్రతి స్టేడియంలో ఆయా గేమ్ లలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల మధ్య ఇంటర్నల్ కాంపిటీషన్స్ (అంతర్గత పోటీలు ) నిర్వహించారు ఇందులో గెలుపొందిన వారికి రేపు జరగనున్న ముగింపు ఉత్సవాలలో సమ్మర్ కోచింగ్ క్యాంప్స్ సర్టిఫికెట్ తో పాటు ఈ బహుమతులను అందజేయనున్నారు. స్పోర్ట్స్ అథారిటీ రెగ్యులర్ గా నిర్వహించే క్రీడా శిక్షణ శిబిరాల్లో కూడా పాల్గొని ఆయా క్రీడల్లో మరింత తరఫున పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

# గుట్కా అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖ



జగిత్యాల ప్రతినిధి, తరంగాలు

రాష్ట్రంలో యువత నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించబడిన గుట్కా విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా నిలువరింపచేయబడే విధంగా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈమేరకు జీవన్ రెడ్డి గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు లేఖ రాశారు.

దేశ భవిష్యత్, భావి నిర్మాతలైన యువత రాష్ట్రంలో నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను, గుట్కా వినియోగాన్ని కూడా ప్రభుత్వం నిషేధించుట హర్షించదగ్గ విషయమాని పేర్కొన్నారు. గంజాయి,డ్రగ్స్ తోపాటు, ప్రస్తుతం నిషేధించబడిన గుట్కా కూడా అందుబాటులో లేకుండ విక్రయాలను అరికట్టడంతోపాటు అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపే విధంగా సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ అలర్ట్ చేయటంతోపాటు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలకు సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి ప్రాధాన్యత కల్పింపబడే ఆవశ్యకతను పెంపొందించాలని జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కోరారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాలి.
-అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



జగిత్యాల ప్రతినిధి, తరంగాలు

నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాల జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. జిల్లా లోని సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట, నాగునూరు గ్రామాల మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని గురువారం పరిశీలించారు. మండలంలో గుర్తించబడిన 10 పాఠశాలలో నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించినారు.పాఠశాలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించాల్సిందిగా పనులలో నాణ్యత ఉండేటట్లుగా ఆదేశించారు.కార్యక్రమములో వారి వెంట పంచాయతీ రాజ్ ఈ ఈ, డిప్యూటీ ఈ ఈ, ఏ ఈ,ఎంపిడిఓ, ఎంపీఓ, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చెయ్యండి

-ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్- తరంగాలు

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్యకర్త ల విస్తృతస్థాయి మీటింగ్ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కార్యకర్తలకు దశాదిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కోసం తీసుకోబోయే చర్యలు పార్టీ పటిష్టత కొరకు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా పార్టీ నిర్మాణం కోసం పాటుపడాలని, ప్రతి కార్యకర్తలకు అండదండగా ఉంటానని, ఎప్పుడు పిలిచినా మీకు అందుబాటులో ఉంటానని, పార్టీ నిర్మాణానికి పాటుపడుతూ రాబోయే ఎన్నికలలో కార్పొరేషన్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తామని ప్రకాష్ గౌడ్ అన్నారు. కార్యకర్తలకు అండగా నేనుంటానని మీరు



ఉత్సాహంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. పార్టీకి మోసం చేసిన వారిని మళ్లీ పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు రోజులు ఉత్సవాలు జరపాలని కెసిఆర్ ప్రకటించారని తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. కార్పొరేషన్ అధ్యక్షులు అంతారం నరేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ముంతాజ్, రామదాసు, కార్పొరేటర్లు సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, కోఆప్షన్లు రజాక్, జగదీష్, చేవెళ్ల యాది రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్లు సుమన్ గౌడ్, రాజు, మల్లేష్ యాదవ్, రాజశేఖర్, హరీష్ గౌడ్, సుందర్ గౌడ్, చందు, మల్లుల సాదిక్ యాదవ్, ఇనాయత్ సంపత్, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. కాంటెస్టెంట్ కార్పొరేటర్లు, కోఆప్షన్ నెంబర్లు, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్- తరంగాలు**

సి ఐటియు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబర్పేట్ నియోజకవర్గం లో సీఐటీయూ జండా ఆవిష్కరణలు. సిఐటియు కార్మిక సంఘం 54 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబర్పేట నియోజకవర్గం లో వివిధ కార్మిక అడ్డాలలో బతుకమ్మ కుంట లేబర్ అడ్డా,గోల్నాక లేబర్ అడ్డ కోరంటి మట్టి లారీల లేబర్ అడ్డా,వెజిటేబుల్ మార్కెట్ ఆటో స్టాండ్ తదితర కార్మిక అడ్డాలలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అంబర్పేట జోన్ కన్వీనర్ జి.రాములు హాజరై మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30వ తేదీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో కామ్రేడ్ బీటీ.రణదీవే కామ్రేడ్ పి.రామ్మూర్తి అధ్యక్ష కార్యదర్శులుగా, కామ్రేడ్ జ్యోతిబాసు ఉపాధ్యక్షులుగా ఏర్పాటు చేయడం జరిగింది. సిఐటియు యొక్క నినాదం ఐక్యత, పోరాటం, ఈ 54 సంవత్సరాల లో సిఐటియు సంఘం అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన పోరాడి దేశంలో ఇప్పటివరకు 22 దేశవ్యాపిత



సమ్మెలు చేసి కార్మికుల కు అండగా నిలిచిందని కార్మికుల హక్కులు వేతనాలు వారి ప్రయోజనాలను మెరుగుపరచడం కోసం సిఐటియు పనిచేస్తుందని దోపిడీ సమాజం నుండి పూర్తిగా విముక్తి చేసి ఉత్పత్తి పంపిణీ నియమాలను సంబంధించిన అన్నింటిని సమాజపు పరం చేయడం ద్వారా సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించడం లక్ష్యంగా కార్మిక వర్గం యొక్క దోపిడీని అంతం చేయవచ్చని విశ్వ షిస్తుంది. శ్రామిక వర్గం విపరీతమైన సవాళ్లను దాడులను ఎదుర్కొంటుంది ఒకవైపు కులం మతం ప్రాంతం భాష పేరుతో మనుషుల మధ్య విభజన రేఖ సృష్టించి పాలకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారు, కార్మిక హక్కులను కాల రాస్తూ 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొట్టి పెట్టుబడిదారులకు దోచి పెడుతున్న వైనం మనకు స్పష్టంగా కనబడుతుంది. కావున సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోపిడి సమాజాన్ని కూలదోషి కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా కార్మికులంతా ఐక్య పోరాటాలతో ముందుకు సాగి కార్మిక రాజ్యాన్ని స్థాపించాలని వారు కార్మికులకు అందరికీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు అంబర్పేట జోన్ నాయకులు ఎల్.సోమన్న, ఎం.ధనరాజ్, అడ్డా నాయకులు బి.లక్ష్మణ్ ,నరసింహ ,మాలోతు వీర్య, తిరుపతి ,డి.చెన్నయ్య ఎన్.రామలు ,నర్సిరెడ్డి ,కాశన్న, సాయిలు, శోభా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న



**గూడూరు-తరంగాలు**

గూడూరు మండలం వెంగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అల్వాల శ్రీను అనారోగ్యంతో మరణించగా మహు-బాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ఆదేశానుసారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి, మండల %వా.జ% సెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీ నారాయణ, వెంగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కట్ల నరేందర్ రెడ్డి, వెంకటయ్య, బాలాజీ, పాల్త్య సురేందర్, సోమ్లా రాజు కుమార్, పెద్దకాసు కుమార్, సాయిలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నాణ్యతగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్




**జగిత్యాల ప్రతినిధి,తరంగాలు**

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను నాణ్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం సాయంత్రం రోజున జగిత్యాల పట్టణంలోని విద్యానగర్, వీక్లీ బజార్, చిలుక వాడ లాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న అన్ని పనులను (కాంపోనెంట్) ఓకే సారి చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచయత్ రాజ్ ఈఈ రహమాన్, హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ రాజేశ్వర్, జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## జన సైనికునికి ఘన నివాళులర్పించిన సరికొప్పుల నాగేశ్వరరావు



**గరిడేపల్లి తరంగాలు**

గరిడేపల్లి మండల పరిధిలోని వెంకట్రాపురం గ్రామానికి చెందిన జన సైనికుడు కుర్ర సైదులు యాదవ్ ప్రమాదవశాత్తు అకాల మరణం చెందినారు. వారి యొక్క మృతదేహానికి పూలమాలలు వేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ, వారి యొక్క కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ ఇన్సూరెన్స్ గురించి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు మరియు గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు కీసర నరేష్ , ఇట్టి కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

**తరంగాలు -భగత్ నగర్**



అగ్నిప్రమాదాల నివారణపై ఎన్ సీ సీ కేడేట్ లకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక పద్మనగర్ లోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బస్టాండ్, మాల్స్, రైల్వే స్టేషన్ లాంటి ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పాటించాల్సిన పద్ధతులు, జాగ్రత్తలు వివరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఏ విధంగా మంటలను అదుపు చేస్తారో ప్రయోగాత్మకంగా ప్రదర్శించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి తగరం వెంకన్న, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ , ట్రైనీ ఫైర్ ఆఫీసర్లు,ఫైర్ మెన్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## గడ్డి అన్నారం కాలనీ సమస్యలు పరిష్కరించాలి..

**ఎల్బీనగర్ తరంగాలు**

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసులు తమ యొక్క కాలనీ సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి కాలనీ మొత్తం డ్రైనేజీ నీటితో అతలాకుతలం కావడం జరుగుతుంది అని తెలిపారు.పక్క నియోజకవర్గం ఐ.ఎస్.సదన్.నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఇట్టి ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు.కావున మాకు కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికల కోడ్ రాకముందే నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు



పంపడం జరిగింది అని తెలిపారు.అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరిగింది అని తెలిపారు.ఎన్నికల కోడ్ ముగియాగానే నూతన బాక్స్ డ్రైన్స్ కోసం టెండర్లు వేయించి విలుఅయినంత త్వరగా పనులు మొదలుపెట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే మీకు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులకు ముంపు సమస్యల నుండి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.దానికి కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,కాలనీ అధ్యక్షులు రఘు,ప్రసాద్,రామ్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ 54వ ఆవిర్భావ దినోత్సవ సభ ఆటోనగర్





**-ఐక్యత పోరాటం నినాదంతోనే సిఐటియు ఆవిర్భావం.**

**ఎల్బీనగర్ తరంగాలు**

సిఐటియు 1970 మే 30న ఆవిర్భవించడం జరిగింది నేటికీ 54 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆటోనగర్లో వార్షికోత్సలు నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సలకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, హాజరై మాట్లాడుతూ నేడు సిఐటియు ఆవిర్భవించి 54 సంవత్సరాలు అవుతుందని ఈ కాలంలో కార్మిక వర్గ ఐక్యతకు ఎనలేని కృషి చేసిందని అందులో భాగంగానే కార్మిక వర్గ ఎదుర్కొంటున్న సమస్యలపై 35కు పైగా జనరల్ స్ట్రైక్ నిర్వహించడం జరిగిందని నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలను ఫలితంగా కార్మిక వర్గం అనేక అవస్థలకు గురి అవుతుందని అన్నారు నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులన్నీ అరించి వేస్తుందని అన్నారు కావున కార్మిక వర్గం మరింత సంఘటితమై పాలకవర్గాలపై పోరాడి మన హక్కులను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పైన వారాలు మోపి కార్పొరేట్ శక్తులకు లాభం చేస్తుందని అన్నారు ఈ విధానాల వల్ల దేశంలో 240 మంది చేతుల్లో 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందని ఈ సంపద మొత్తం పేదల శ్రమ దోపిడి ఫలితంగానే జరిగిందని అన్నారు ఈ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితమై పోరాడి శ్రమకు తగ్గ ఫలితం సాధించుకోవాలని అందుకొరకే సీఐటీయూ ఐక్యత పోరాటంతో ఆవిర్భవించిందని నాటు నిండి నేటి వరకు ఐక్యత పోరాటం నినాదాన్ని విజయవంతం చేస్తూ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి .ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య .సిఐటియు నాయకులు దయానంద్. రాజకుమార్ .కాటము నాగేష్. కొండల్ సచిన్ .రాములు .బాలాజీ దయానంద్ .గణపతి. తదితరులు పాల్గొన్నారు.

## ధనం కన్నా స్నేహం బావ మిన్న. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట మండలం. తరంగాలు**

యాదగిరిగుట్ట మండలం. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గోశాలలో 1991 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో కార్యక్రమం జరిగింది తన తోటి విద్యార్థులు చదువుకున్న ప్రభుత్వ విప్. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే. బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వారితోపాటు మిత్రుడు ప్రభుత్వ విప్



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తనని చిన్ననాటి స్నేహితులు తోటి మిత్రులు ఘనంగా సన్మానించి. 500 నోట్ బుక్స్ పంపిణీ చేసి అందజేశారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. తన చిన్ననాటి జ్ఞాపకాలు విద్యార్థులతో నెమరు వేసుకుంటూ గుర్తు చేసుకుని బాధను సంతోషాన్ని ఆనందం వ్యక్తం చేసి గడిపారు ఈ కార్యక్రమంలో తన గురువులు ఉపాధ్యాయులు 1990. 91 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒకప్పుడు కాఫీ షాప్ లో పనిచేసిన ఇప్పుడు స్టార్ హీరోయిన్ అయింది...

బాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న టాప్ హీరోయిన్లలో ఆ అమ్మడు ఒకరు. అందం, అభినయంతో మెప్పిస్తోన్న ఆ బ్యూటీ.. 16 ఏళ్ల వయసులోనే నటిగా తెరంగేట్రం చేసింది. కెరీర్ తొలినాళ్లలోనే బీటౌన్ స్టార్ హీరో సల్మాన్ సరసన నటించేందుకు నిరాకరించింది. కానీ ఇప్పుడు దీపికా పదుకొణె, అలియా భట్, షారుఖ్ ఖాన్, సల్మాన్ వంటి స్టార్ నటీనటులకు పోటీగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ బ్యూటీకి తెలుగు, హిందీ భాషలలో అనేక మంది అభిమానులు ఉన్నారు. తొలి చిత్రంతోనే ప్లాప్ అందుకుంది. దీంతో ఆరంభంలోనే నిరాశ మిగిల్చినా.. తన ప్రతిభతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే ఇప్పుడు అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఆ అమ్మడు ఒకప్పుడు చదువుకుంటూనే కాఫీ షాప్?లో వర్క్ చేసిందట. అటు చదువు.. ఇటు పనిని రెండింటిని హ్యాండిల్ చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. సెలబ్రెటీ ఫ్యామిలీకి చెందిన ఈ అమ్మాయి కాలేజీ రోజుల్లో ఓ కాఫీ షాపులో పనిచేసిందట. అందుకుగల కారణాలేంటో తెలుసుకుందామా. బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్ శ్రద్ధ కపూర్. హిందీ సినిమాల్లో విలన్ పాత్రలు పోషించిన శక్తి కపూర్, శివంగి కపూర్ దంపతుల కుమార్తె శ్రద్ధ. చిన్నప్పటి నుంచి నటిగా ఇండస్ట్రీలోకి రావాలనుకుంది. ఆమెకు 16 ఏళ్ల వయసులో సల్మాన్ ఖాన్ నటించిన లక్కీ: నో టైమ్ ఫర్ లవ్ సినిమాకు ఆఫర్ వచ్చింది. కానీ అప్పటికీ నటిగా తాను సిద్ధంగా లేకపోవడంతో ఆ ఆఫర్ రిజెక్ట్ చేసిందట. ఆ తర్వాత ఏడాది తీన్ పట్టి సినిమాతో తెరంగేట్రం చేసింది. సినిమాల్లోకి రాకముందు శ్రద్ధా కపూర్ సైకాలజిస్ట్ కావాలనుకుంది. విదేశాల్లో సైకాలజీ చదివేందుకు వెళ్లిన శ్రద్ధా.. అక్కడ ఒక కాఫీ షాపులో పనిచేసిందట. ఈ విషయాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. శ్రద్ధా కపూర్ నటించిన తొలి చిత్రం తీన్ పట్టి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలన్ని వరుసగా ప్లాప్ అయ్యాయి. చివరకు ఆదిత్య రాయ్ జోడిగా నటించిన ఆషికీ 2 బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీతో శ్రద్ధాకు మంచి ఫాలోయింగ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత తిరిగి చూడలేదు శ్రద్ధా.



# మూడు నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నా

## నటుడు విజయ్ ఆంటోనీ వ్యాఖ్యలు

బిచ్చగాడు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తమిళ నటుడు విజయ్ ఆంటోనీ. సంగీత దర్శకుడిగా ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అనంతరం నటుడిగా మారారు. ఇక ఈ నటుడు ప్రస్తుతం 'తుఫాను' అంటూ ప్రేక్షకుల రానున్నాడు. విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శరత్‌కుమార్, సత్యరాజ్, మేఘా ఆకాష్, ధనంజయ, శరణ్య పొన్వన్నన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. అయితే ఈ టీజర్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని చెప్పులు లేకుండా రావడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే విషయంపై విజయ్ అంటోనిని మీడియా అడుగగా విజయ్ స్పందిస్తూ.. నేను గత మూడు నెలల నుంచి చెప్పులు లేకుండా నడుస్తున్నాను. ఇలానే షూటింగ్ వెళుతున్నాను. అయితే ఇలా చూసిన చాలామంది నన్ను ఏదైనా దీక్ష చేస్తున్నారా అని అడుగుతున్నారు. అలాంటిదేం లేదు. ఒకరోజు చెప్పులు లేకుండా నడిచాను. చాలా ప్రశాంతగా అనిపించింది. నాకు నచ్చింది కూడా. చెప్పులు లేకుంగా నడవడం ఆరోగ్యానికి కూడా మంచింది.

# పోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత




దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మిడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మపోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మిడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.వీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.


# నా గుండె తలుపులు మూసేసా..

## బ్రేకప్ గురించి ఎమోషనల్ అయిన శ్రుతిహాసన్



సినిమాలకు సంబంధించిన ఫోటోలు, రకరకాల వార్తలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పటికే చాలా వార్తలు సినిమాల వాళ్ళ గురించి వస్తున్నాయి. అలాగే స్టార్ హీరోయిన్ శ్రుతిహాసన్ గురించి కూడా రోజూ ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. సినిమాల్లో స్టార్ హీరోయిన్ గా ఎదిగిన శ్రుతిహాసన్ తన వ్యక్తిగత వ్యవహారాలతో వార్తల్లో నిలిచింది. శ్రుతిహాసన్ గతంలో ఓ హీరోతో ప్రేమలో ఉంది అని రూమర్స్ పుట్టుకొచ్చాయి. ఆ హీరో ఎవరో కాదు సిద్దార్థ్. ఈ ఇద్దరూ కలిసి రెండు సినిమాలు చేశారు. ఆ తర్వాత మరో వ్యక్తితో ఈ అమ్మడు ప్రేమలో పడింది. ఈ ఇద్దరికీ సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఆతర్వాత ఈ ఇద్దరూ బ్రేకప్ చెప్పుకోనున్నారు. ఆతర్వాత కొంతకాలం శ్రుతి సైలెంట్ అయ్యింది. ఆ తర్వాత శాంతను హజారికా అనే టాటూ కళాకారుడితో ప్రేమలో పడింది ఈ చిన్నది. ఈ ఇద్దరు కలిసి ఎంజాయ్ చేసిన మూమెంట్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఇద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. ఇక ఈ ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని అంతా అనుకునే సమయంలో ఇప్పుడు ఈ ఇద్దరు బ్రేకప్ చెప్పుకున్నారని తెలుస్తోంది. ఈ ఇద్దరూ ఇప్పటివరకు తమ బ్రేకప్ గురించి ఎక్కడా స్పందించలేదు. అయితే తాజాగా శ్రుతిహాసన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్ట్ తో తన బ్రేకప్ ను కన్ఫర్మ్ చేసింది శ్రుతిహాసన్. తాను ప్రస్తుతం సింగిల్‌నే అని.. మింగిల్ అవ్వాలనుకోవడం లేదని తెలిపింది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పోస్టులో .. గుండె తలుపులు మూసేశానని, ప్రేమ అనే తాళంతో దాన్ని తెరవాలనుకోవడం లేదని రాసుకొచ్చింది శ్రుతిహాసన్. ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికొస్తే.. టాలీవుడ్ లో ఈ చిన్న స్టార్ హీరోలందరి సరసన నటించింది. చిరంజీవి, బాలకృష్ణ లాంటి సీనియర్ హీరోలతో కలిసి నటించింది. ఇటీవలే సలార్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు సలార్ పార్ట్ 2లో నటిస్తుంది శ్రుతిహాసన్. ఇక ఈ అమ్మడు షేర్ చేసిన బ్రేకప్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# ఆసక్తికరంగా హరోంహర మూవీ ట్రైలర్




'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు' అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**